# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, ఆగస్టు 28 2023 పేజీలు




# కాంగ్రెస్‌ని ఖతం చేయండి

-బిజెపిని బొంద పెట్టండి
-ఆ రెండు పార్టీల వల్లే దేశం, రాష్ట్రం సర్వనాశనం అయింది
-కెసిఆర్ వచ్చాకే తెలంగాణ సస్యశ్యామలం
-ప్రజలకు పిలుపునిచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
-టిఎస్‌కె తండాలో లంబాడా మహిళల కోరిక మేరకు బోనమెత్తి, వారితో కలిసి నృత్యాలు చేసిన మంత్రి
-పాలకుర్తి నియోజకవర్గంలో ప్రత్యేకంగా చేపట్టిన తండాబాటలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






పాలకుర్తి, ఆగస్టు 27, మనం న్యూస్ : కాంగ్రెస్ కి ఖతం చేయండి, బిజెపిని బొంద పెట్టండి ఆ రెండు పార్టీల వల్లే దేశం, రాష్ట్రం సర్వనాశనం అయింది ఇవ్వాళ్టి ఈ కష్టాలకు కారణమే ఆ రెండు పార్టీలు కెసిఆర్ వచ్చాకే తెలంగాణ సస్యశ్యామలం అయింది ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి భూములకు విలువలు వచ్చాయి రైతులు -మిగతా 2లో

# కేసిఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష

వరంగల్, ఆగస్టు 27, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ మార్గం నిర్దేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. నియోజకవర్గంలోని 41 వ డివిజన్లో రెండు కోట్ల 82 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సిద్ధించిన తర్వాత పురపాలన శాఖ మంత్రి కేటీఆర్ మార్గ నిర్దేశంలో ఈ నియోజక వర్గాన్ని ఊహకందని విధంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో నాలుగు వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని 24-మిగతా 7లో









- పాస్ బుక్ ల పేరుతో రూ. కోట్ల కుంభకోణం !!
- తహసీల్దార్ కార్యాలయంలో పాత ఖాళీ పాస్ బుక్ లు మాయం
- ఆ శాఖ సిబ్బంది హస్తం ఉందనే అనుమానం
- ఓ ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఖాళీ పాస్ బుక్ లు రూ. లక్షలు దండుకొని సొంతంగా పట్టాదార్ పాస్ పుస్తకాలపై సంతకాలు?
- వెలుగులోకి రాని అవినీతి, అక్రమ భాగోతాలెన్నో

# పట్టాదార్ పాస్‌బుక్‌లతో టోకరా !

వెంకటాపురం నుగూరు, ఆగస్టు 27, మనం న్యూస్ : వెంకటాపురం నుగూరు మండలంలో రెవెన్యూ శాఖ పేరుతో రూ. కోట్ల కుంభకోణం జరిగిందనే ఆరోపణలు తీవ్రంగా వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో ఉండవలసిన ఖాళీ పాత పట్టాదార్ పాస్ బుక్కులు వందల సంఖ్యలో మాయమయ్యాయి అనే విషయం రహస్యంగా బయటకు పొక్కింది. ఈ పాస్ బుక్ లు గతంలోనే కార్యాలయంలోని కొందరు సిబ్బంది సహకారంతో మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి వెళ్లాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారంపై కనీసం ఇటీవల వరకు మూడున్నర సంవత్సరాలుగా ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ పాసుపుస్తకాల మాయం వ్యవహారంపై ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తహసీల్దార్ కార్యాలయం నుండి మాయమైన పట్టాదార్ పాసుబుక్ లు ... పాస్ బుక్ లను ఓ ప్రైవేటు వ్యక్తి తనకు అనుకూలంగా మలుచుకుని రూ. లక్షలాది రూపాయలు దండుకున్నాడనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ కార్యాలయం లక్ష్యంగా గత మూడు సంవత్సరాలుగా మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అన్ని తానే వ్యవహరిస్తూ రెవెన్యూ సెటిల్మెంట్లతో పాటు, ఎవరికి కావాలంటే వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పిస్తానంటూ ప్రజల నుండి భారీ ఎత్తున డబ్బులు వసూలు చేశాడని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. భూములపై వ్యామోహం ఉన్న కొందరు వ్యక్తుల వద్దకు వెళ్లి ఫలానా చోట ప్రభుత్వ భూమి ఉంది, సొమ్ములు చెల్లిస్తే పట్టాదార్ పాస్ పుస్తకాలతో సహా ఇప్పిస్తానని నమ్మబలికి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేశాడని బాహాటంగానే ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్క ఎకరానికి రూ. 50 వేల నుండి రూ. లక్ష రూపాయల వరకు పాసుబుక్కుల పేరుతో సొమ్ములు వసూలు చేసుకున్నాడని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారాల్లో ఇటీవల వరకు ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన అధికారితోపాటు అధికార పార్టీకి చెందిన ఓ కీలక నేత మోసగాళ్లకు సహకరించారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఖాళీ పట్టాదార్ పాస్ పుస్తకాలను తన వద్దనే ఉంచుకొని లక్షలాది రూపాయలు చెల్లించిన వ్యక్తులకు వారిచ్చే సొమ్ములను బట్టి పాస్బుక్ లపై ఎకరాల సంఖ్యను రాసి -మిగతా 7లో



దుబాయ్, ఆగస్టు 27,మనం న్యూస్ : దుబాయ్‌లో జాన్ పిల్లా కుమార్తె షార్లిన్‌ను బర్త్‌డే సందర్భంగా ఆశీర్వదిస్తున్న షారోన్ షెకినా గ్లోరి కాలేబ్

# దుబాయ్‌లో అద్భుతవాఖ్యం అందించిన షారోన్ షెకినా గ్లోరి కాలేబ్






దుబాయ్, ఆగస్టు 27,మనం న్యూస్ : క్రైస్ట్ వర్షిప్ సెంటర్ దుబాయ్‌లో షారోన్ షెకినా గ్లోరి కాలేబ్ అద్భుతమైన వాఖ్యం అందిచారు. చక్కని వాఖ్యం, వ్యక్తిగత ప్రార్ధనల ద్వారా అనేక మంది సంఘసభ్యులు బలపడ్డారు. ఈ సమావేశంలో క్రైస్ట్ వర్షిప్ సెంటర్ సంఘపెద్దలు, సంఘస్థులు, విశ్వాసులు, దుబాయ్ కోఆర్డినేటర్ బ్రదర్ జాన్ పిల్లా పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఏసిపిగా విజయ్‌కుమార్



**వరంగల్, ఆగస్టు 27, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసిపి గా కె విజయ్ కుమార్ ను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విజయ్ కుమార్ గతంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పనిచేశారు.

## విజయవంతంగా ముగిసిన రెండు రోజుల "వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన"



**నర్సంపేట, ఆగస్టు 27, మనం న్యూస్ :** రెండు రోజుల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల ప్రదర్శన ఆదివారం విజయవంతంగా ముగిసింది. 2 రోజుల ప్రదర్శనకు 15 వేల మంది రైతులు హజరై తిలకించారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రదర్శనలో తమ యంత్రాలతో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ఎంఎనసి కంపెనీలు పాల్గొన్నాయి. అన్ని రకాల వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడీతో అందించే గొప్ప అవకాశం కల్పించారని, సోమవారం (28-06-2023) నుండి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. రైతులకు ఇతర ఏవైనా సందేహాలు ఉన్నచో స్థానిక అధికారులు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, రాజకీయలకతీతంగా నియోజకవర్గ రైతులందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన యువ రైతులకు ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగపరుచుకోవాలి, తరలివచ్చిన రైతులకు, సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానం చేయడం యువత బాధ్యత

### -వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్

**వరంగల్, ఆగస్టు 27, మనం న్యూస్ :** రక్తదానం పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంట్లో రక్తదాతలను తయారు చేయాలని, రక్తం దొరకక ఎవరు చనిపోకుడదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి రక్తదానంపై అవగాహన కల్పించాలనే భావనతో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన పోస్టర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ రక్తదానం చేయుటకు యువత ముందుకు రావాలని, రక్తదానం చేయడం ఓ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. వరంగల్ క్రైమ్స్ డిసిపి దాసరి మురళిధర్ మాట్లాడుతూ సమాజ సేవ చేయడానికి యువత ముందుకు రావాలని, సేవ చేయడం గొప్ప అవకాశంగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, వరంగల్ క్రైమ్స్ డిసిపి దాసరి మురళిధర్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ బాలు, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), అరవింద్ పాల్గొన్నారు.

# ఘనంగా దైవసేవకుల అభిషేక వేడుక





వడ్డేపల్లి, ఆగస్టు 27, మనం న్యూస్ : ఆదివారం మధ్యాహ్నం వడ్డేపల్లి పురిగుట్ట పోలీస్ కాలనీలోని రోడ్ నెంబర్ 1లో పాస్టర్ జాన్ ఎబినేజర్, పాస్టర్ సుమెయోను ల అభిషేక వేడుక ఘనంగా నిర్వహించారు.ఇందులో రెవరెండ్ డా. రాజు వర్గిస్, రేవరెండ్ మని విక్టర్, ఎస్ పిల్ప్ జాన్, పి. యేసన్న సాదు, పాస్టర్ ప్రసన్న, సంఘసభ్యులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ని ఖతం చేయండి

**మొదటి పేజీ తరువాయి....** బాగుపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచింది ఆ రెండు పార్టీల వారు గ్రామాలకు వస్తే తరిమి కొట్టండి మళ్ళీ మన దగ్గరకు రాకుండా చేయండి మీకు మంచి చేస్తున్న సీఎం కెసిఆర్ ను, బిఆర్ఎస్ పార్టీని, నన్ను మీ కడుపులో పెట్టుకుని కాపాడుకోండి అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి వున్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతోంది. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా ? 3 గంటల కరెంటు కావాలా ? 3 పంటల బిఆర్ ఎస్ కావాలా? ప్రజలు తేల్చుకోవాలి అని మంత్రి ప్రజలకు హితవు పలికారు. పాలకుర్తి నియోజకవర్గంలో తండా బాట కార్యక్రమాన్ని చేపట్టిన మంత్రి, శనివారం పాలకుర్తి మండలంలోని హట్యాతండా, భీక్యా నాయక్ పెద్ద తండా, టిఎస్కె తండా, పెద్ద తండా



(కొండాపురం) ల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో మంత్రి ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున చేపట్టిన నూతన పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అలాగే పలు సిసి రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా తండాల సర్పంచ్ ల అధ్యక్షతన, తండాల వార్డు సభ్యులు, నాయకులు, ప్రజల సమక్షంలో జరిగిన సభలలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, గ్రామాలకు దీటుగా తండాలను తాను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమేగాక, ఒక్కో తండాకు కోట్లాది రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా తండాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బతుకమ్మలు, కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలు, పూలు చల్లుతూ, తిలకం దిద్దుతూ స్వాగతించారు. ఈ సందర్భంగా లంబాడా మహిళల కోరిక మేరకు బోనమెత్తి, వారితో కలిసి వారి సంప్రదాయ లంబాడా నృత్యాన్ని చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీ అధికారి, ఆయా తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన నన్నపునేని



**వరంగల్ టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు  వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గుండేటి నరేందర్, ఎనమాముల మాజీ మార్కెట్ చైర్మెన్ తుమికి రమేష్ బాబు ఉన్నారు.

## ఛలో... ఖమ్మం రైతు గోస బీజేపీ భరోసా



**పరకాల, ఆగస్టు 27, మనం న్యూస్ :** ఖమ్మంలో బిజెపి నిర్వహించ తలపెట్టిన రైతు గోస బీజేపీ భరోసా భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా సభకు బయలుదేరిన పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి. బయలుదేరిన హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, పరకాల మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, దుబాసి వెంకటస్వామి, పరకాల మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్, పాలకుర్తి తిరుపతి, వినిశెట్టి రాజేష్, జల్లెల రాజకుమార్, రాపాక వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కాటారం, ఆగస్టు 27, మనం న్యూస్ :** నిరుపేదలైన ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆదివారం అన్నారు. శనివారం జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కర్కే ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పాలనలో దళిత, గిరిజనుల ధన, మన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జిల్లా మండల నాయకులు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు






**-ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పాట్రీక్**

**హసన్‌పర్తి, ఆగస్టు 27, మన న్యూస్ :** విద్యార్థులు తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేస్తూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పాట్రీక్ అన్నారు. ఆదివారం చింతగట్టు క్యాంపులోని ఎంటిఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా ఆయన కళాశాల యజమాన్యంతో కలిసి చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పాస్ అయిన తర్వాత ఇంటర్మీడియట్ కోర్సు చాలా కీలకమని తెలిపారు ఈ ఇంటర్మీడియట్ లో విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విద్యార్థులు కష్టపడి తల్లిదండ్రుల యొక్క ఆశయాలు నెరవేర్చాలని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలతో అలరించారు ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం జక్కుల రాజు యాదవ్, గట్టయ్య, శోభా రెడ్డి బోధన బోధనతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టేకుమట్ల, ఆగస్టు 27, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని గర్మిళ్లపల్లి హైస్కూల్లో 1990 బి91 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థి జీవిత దశలో విద్య బుద్ధులు నేర్పి జీవితాలను తీర్చిదిద్దిన గురువులను ఘనంగా శాలువాతో సన్మానించి , జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థి దశలో తాము అనుభవించిన మధుర జ్ఞాపకాలను, గత స్మృతులను గుర్తు చేసుకొని ఆనందించారు. ప్రస్తుత ఉన్నత స్థితికి కారణం తమ గురువులు అందించిన విజ్ఞానమే అని ప్రతి ఒక్కరు తెలియజేశారు. పదో తరగతి పూర్తయి 32 సంవత్సరాలైనా, పాఠశాల మీద అభిమానంతో అంప్లిఫైర్, మైక్ సెట్, మౌత్ లను తాము చదువుకున్న పాఠశాలకు జ్ఞాపక చిహ్నంగా అందించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోమ్మటి శంకరయ్య మాట్లాడుతూ విద్యను అందించి, గొప్ప జీవితాలని ఇచ్చిన పాఠశాలను గుర్తించుకొని పాఠశాలకు బహుమానంగా సౌండ్ సిస్టం ని ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులందరూ సహకరిస్తే విద్యాభివృద్ధి జరిగి సంపూర్ణ అక్షరాస్యత శాతం సంతరించుకొని, గ్రామం అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1990బి 91 విద్యా సంవత్సరంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన పొలాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్(ఇంగ్లీష్), కోటేశ్వర్ రావు(సాంఘిక శాస్త్రం) ,బక్కయ్య శాస్త్రి (హిందీ), వెంకటేశ్వర్(డ్రాయింగ్ టీచర్) లు పాల్గొనగా, ఆనాటి విద్యార్థులు ఆడిచర్ల శ్రీనివాస్ కోదురుపాక కిరణ్, సోరుపాక సదానందం, కటకం శ్రీనివాస్, బుడమే సదానందం , ఏక్ సదనందం,పెర్కారి వాణి, గీధ సుజాత , గీధ శ్రీదేవి, మారం సత్య దేవి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు
# మండల కమిటీ ఎన్నిక



**హసన్‌పర్తి, ఆగస్టు 27, మనం న్యూస్ :** మాల మహానాడు హసన్‌పర్తి మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట వద్దగల ఫంక్షన్ హాల్ లో జిల్లా నాయకులు దావ రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన పోతురాజు ప్రభాకర్ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు సాదు కుమారస్వామి, జోరుక మల్లేష్, ప్రధాన కార్యదర్శులు ది డ్రి సాంబయ్య, కాందారి రాజకుమార్, కోశాధికారి పుప్పల గణపతి, మద్దెల తిరుపతి ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ నుండి
# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



**వర్ధన్నపేట, ఆగస్టు 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం లోని 14 వ డివిజన్ బిఆర్ఎస్ యూత్ నాయకులు కుంభం శివపటేల్ ఆధ్వర్యంలో డివిజన్ లోని బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులను వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ సిపి కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోండి

**-తహసిల్దార్ ఎం వెంకన్న**




**నర్మెట్ట, ఆగస్టు 27, మనం న్యూస్ :** 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటు హక్కును కలిగి ఉండాలని తహసిల్దార్ వెంకన్న అన్నారు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు నూతన ఓటరు నమోదు తోపాటు పేరు చిరునామా మరి ఇతరములైన మార్పులకు చేర్పులకు స్పెషల్ డ్రైవ్ లో అవకాశం ఉన్నందున ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 2, 3 తేదీలలో బిఎల్వోలు నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా బిఎల్వోలు చిర్ర వెంకటరెడ్డి శ్వేత శ్యామల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలని వరద బాధితులకు బాలవికాస, ఆమెజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి, డివిజన్ అధ్యక్షులు జంగ కుమార్ మార్కెట్ డైరక్టర్ గనిపాక విజయ్, ప్యాక్స్ చైర్మన్లు రాజేశ్, వనం రెడ్డి, రమేష్, కాలని అధ్యక్షుడు మల్లేశం, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, ఆగస్టు 27, మనం న్యూస్ :** హైదరాబాద్ జల విహార్ లో జరిగిన మున్నూరుకాపు రాష్ట్ర ప్లినరీ సమావేశానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం హాజరై ప్రసంగించారు.

# బీజేపీలోకి డాక్టర్ కాళీప్రసాద్

**-ఖమ్మం సభలో అమిత్ సమక్షంలో**
**-పరకాల నుంచి వేలాదిమందితో సభకు..**
**వందలాది వాహనాలతో భారీ కాన్వాయ్**



**పరకాల, ఆగస్టు 27, మనం న్యూస్ :** వరంగల్ జిల్లాలో తొర్రూరు కేకేఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే సమక్షంలో పరకాల నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందిన 1000 మంది ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఆ తర్వాత అక్కడి నుంచి ఖమ్మం సభకు బయలు దేరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు పార్టీలో చేరుతున్నవారందరితో కలిపి సుమారు 2500 మందిని సభకు తరలి వెళ్లారు. ఖమ్మం సభలో పార్టీ అగ్రనేత అమిత్ షా సమక్షంలో డాక్టర్ కాళి ప్రసాద్ కాషాయ కండువా కప్పుకున్నారు. పరకాల నియోజకవర్గం నుంచి వేలాదిమంది. వందలాది వాహనాల కాన్వాయ్ డాక్టర్ కాళీప్రసాద్ ఖమ్మం సభకు తరలి వెళ్లి,ఈ కాన్వాయ్లోనే తన సత్తా చాటరు. అనేక రోజులుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరదించి ఆయన కమలం తీర్థం పుచ్చుకుంటుండడంతో నియోజకవర్గ బీజేపీ శ్రేణుల్లో సమరోత్సాహం కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పరకాల గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

**-గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా**



**దామెర, ఆగస్టు 27, మనం న్యూస్ :** నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారధ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం కోగిలివాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గులాబీ గూటికి చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఎదురు లేని శక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి అవుతున్నట్లు గమనిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఉత్సహం చూపుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారనే సాధ్యం అవుతుందని నాయకులకు విశ్వాసం ఉందన్నారు. తెలంగాణ సాధించిన పార్టీ ఏదైనా సాధిస్తుందన్న నమ్మకం ప్రజలలో బలంగా ఉందన్నారు. జరుగుతున్న అభివృద్ధిని అందరూ గమనిస్తున్నారని అన్నారు. అను నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. పార్టీలో చేరినవారు చుక్క బాస్, ఈసంపెల్లి మొగిలి, గడ్డం రంజిత్ కుమార్, మేకల ఎల్లయ్య, చుక్క యుగెందర్, అకునూరి రవి, ఈసంపెల్లి శ్రీను, గడ్డం టోనీ, గడ్డం సురేందర్, మేకల కిషన్, చుక్క చిరంజీవి, చుక్క నాధం, చుక్క మొగిలి, ఈసంపెల్లి సారంగపాణి, గడ్డం రాంచందర్, మేకల దేవేందర్, గడ్డం రమేష్ ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో మరిచిన 240 గ్రాముల బంగారాన్ని అప్పగించిన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు




**వరంగల్, ఆగస్టు 27, మనం న్యూస్ :** ఆటోలో మర్చిపోయిన సూమారు 12 లక్షల రూపాయల విలువగల 240 గ్రాముల బంగారు అభరణాలు వున్న బ్యాగును నిమిషాల వ్యవధిలో గుర్తించి తిరిగి బాధిత మహిళకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అప్పగించారు. ఈ సంఘటన సంబంధించి ట్రాఫిక్ ఏసిపి భోజరాజు వివరాలను వెల్లడిస్తూ గత రాత్రి కాశిబుగ్గ, ఇందిరమ్మ కాలనీకి చెందిన కందగట్ల జోత్స్న వరంగల్ చౌరస్తా బట్టలతో పాటు తన ఇంటిలోని బంగారు. అభరణాలకు మెరుగు పెట్టించుకొని ఆటోలో కాశిబుగ్గ చౌరస్తాలో దిగి ఇంటికి వెళ్ళింది. వెళ్ళి బంగారు అభరణాల బ్యాగు ఆటోలోనే మర్చిపోయింది. సదరు బాధిత మహిళ కాశిబుగ్గ చౌరస్తాలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఎర్ర రవికి సమాచారం ఇవ్వడంతో తక్షణమే అప్రమత్తమైన హెూంగార్డు తన మ్యాన్ ప్యాక్ ద్వారా ఇన్స్పెక్టర్ వెంకన్నతో పాటు, మిగితి ట్రాఫిక్ సిబ్బంది సమాచారం అందించాడు. వెంటనే అప్రమత్తమైన వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వరంగల్లోని అన్ని ఆటో స్టాండ్లతో పాటు, ఆటో యూనియన్ కు సమాచారం ఇచ్చారు. బాధిత మహిళ ప్రయాణించిన ఆటో డ్రైవర్ తన దగ్గర వున్న బ్యాగును గుర్తించి ఆటో యూనియన్, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ట్రాఫిక్ పోలీసులు ఆటోలోని బంగారు అభరణాల బ్యాగును స్వాధీనం చేసుకోని బాధిత మహిళకు ట్రాఫిక్ ఎసిపి భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న, ఎస్ఐ శ్రవణ్ కుమార్, హెూంగార్డ్ రవి సమక్షంలో బాధిత మహిళకు బంగారం వున్న బ్యాగును తిరిగి అప్పగించారు. ట్రాఫిక్ హెూంగార్డు రవి తోపాటు ట్రాఫిక్ అధికారులు వేగంగా స్పందించి నిమిషాల వ్యవధిలో 12 లక్షల విలువైన 240 గ్రాముల బంగారు అభరణాలు వున్న బ్యాగును తిరిగి తమకు అప్పగించినందుకు బాధిత మహిళతో పాటు వారి కుటుంబ సభ్యులకు ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో గాంధీ భవన్‌లో సంబరాలు

## హాజరైన ఎస్సీ ఎస్టీ చైర్మన్లు

**హసన్‌పర్తి, ఆగస్టు 27, మనం న్యూస్ :** శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల లో నిర్వహించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే ప్రకటించిన మేనిఫెస్టోలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ తో ఆదివారం హైదరాబాదులోని గాంధీభవన్లో ఎస్సీ ఎస్టీల నాయకులతో సంబరాలు మిన్నంటాయి టిపిసిసి ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగరగిరి ప్రీతం ఎస్టీ సెల్ టిపిసిసి చైర్మన్ బెల్లయ్య నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి



ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య మాట్లాడుతూ చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ఇది ట్రైలర్ మాత్రమేనని అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుమీద ప్రతి పేద దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ప్రకటించడం చారిత్రాత్మకమని ఆనంద వ్యక్తం చేశారు. దళిత గిరిజన డిక్లరేషన్ లో పూర్తి మేనిఫెస్టోతో పూర్తి సినిమా చూపిస్తామని తెలిపారు. దళిత గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బర్రె రాజకుమార్, ఉప్పల్ చైర్మన్ హెచ్ఆర్ మహేందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బొడ్డు అనిల్ కుమార్, అల్లం విజయ్, అను మూల కొండల్ రెడ్డి, బొక్క శివతేజ, కుర్ర పూర్ణచందర్ ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి చిట్టిమల్ల విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# నా మీద పోటీ చేసినోళ్ళు మళ్ళీ కనిపించలే !





**-వాళ్ళు వస్తారు...పోతారు...**
**-మనమే మిగిలి ఉంటాం మనల్ని మనం కాపాడుకోవాలి, గెలిపించుకోవాలి**
**-బిజెపి, కాంగ్రెస్ ల వల్లే ఈ కష్టాలు**
**-కెసిఆర్ సీఎం అయ్యాకే... మనం బాగుపడుతున్నం**
**-రాష్ట్రాన్ని బంగారుమయం చేస్తున్నది సీఎం కెసిఆరే**
**-సెప్టెంబర్ 8 న తొర్రూరులో మెగా జాబ్ మేళా**
**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

పెద్ద వంగర, ఆగస్టు 27, మనం న్యూస్ : నా మీద పోటీ చేసినోళ్ళు ఎవరూ మళ్ళీ నియోజకవర్గంలో కనిపించలేదు ఇప్పుడు వస్తున్నవాళ్లు, వచ్చే వాళ్ళు కూడా మళ్ళీ కనిపించరు వాళ్ళు వస్తారు, పోతారు... మనం మాత్రమే ఉంటాం. మనల్ని మనం కాపాడుకోవాలి గెలిపించుకోవాలి అందుకు మనమంతా కలిసికట్టుగా పనిచేయాలి మహిళలను అభివృద్ధి చేసింది సీఎం కెసిఆర్ గారే ఆయన వచ్చిన తర్వాతే రాష్ట్రం బంగారు తెలంగాణ గా మారింది నేను పాలకుర్తికి వచ్చని తర్వాతే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది. మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. అందుకే నేను మహిళల అభివృద్ధి కోసం కుట్టుశిక్షణ చేపట్టాను ఉచితంగా కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తున్నాను. సెప్టెంబర్ 8 న తొర్రూరులో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాను. అర్హతలున్న వాళ్ళందరికీ ఉద్యోగావకాశాలు కల్పించాలన్నదే నా సంకల్పం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్బరెల్లి దయాకర్ రావు అన్నారు. పెద్ద వంగరలోని శ్రీ తులసి మండల సమాఖ్య ఏడవ వార్షిక మహాసభ లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో గతంలో నాపై పోటీకి వచ్చిన వాళ్ళు తర్వాత ఎన్నికల్లో మళ్లీ కనిపించలేదు టూరిస్టుల్లా వస్తారు పోతారు వాళ్ళను పట్టించుకోవాల్సిన అసవరం లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రం సీఎం కెసిఆర్ వచ్చాకే బాగుపడింది బంగారు తెలంగాణ అవుతున్నది. పాలకుర్తి నియోజకవర్గం కూడా నేను వచ్చాకే బాగుపడింది ఎంతో ప్రగతి జరిగింది. ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఉంది అదంతా పూర్తి కావాల్సి ఉంది మీరంతా ఆశీర్వదిస్తే, పూర్తి చేసే బాధ్యత నాది. ఇప్పటి ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా నా కుటుంబం అంతా నియోజకవర్గ ప్రజల కోసమే కష్ట పడుతున్నాం సొంత నిధులు ఖర్చు చేస్తున్నాం ప్రజల కోసం ఎంత చేయడానికి అయినా నేను సిద్ధంగా ఉన్నాను మీ ఆదరాభిమానాలు కావాలి మీరు కెసిఆర్‌కు నాకు అండదండగా నిలవాలని మహిళలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 8న తొర్రూరులో మెగా జాబ్ మేళా....

వచ్చే నెల 8 వ తేదీన తొర్రూరులో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాను ఈ సందర్భంగా అర్హతలు ఉన్న వాళ్ళందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి చదువుకున్న వాళ్ళంతా ఇందుకుసిద్ధం కావాలి మీకు సంబంధితవివరాలను కూడా త్వరలోనే అందిస్తామన్నారు.

వల్మీడికి రండి ........

వచ్చే 4 న వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామివారి విగ్రహాల పునః ప్రతిష్టాపన, దేవాలయ పునః ప్రారంభోత్సవాలకు సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని మంత్రి మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ తులసి మండల మహిళా సమాఖ్యలోని 114 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 7 కోట్లు ఇదే సమాఖ్య సంఘంలోని 50 స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 2 కోట్ల రూపాయలను మంత్రి ఆయా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

**-కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లోకి చేరికలు**
**-గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన**
**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



**దేవరుప్పుల, ఆగస్టు 27, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూమండ్ల వెంకన్న, కర్రె స్వామి, జోగు భద్రయ్య, భూమండ్ల ఐలయ్య, జోగు మహేందర్, జోగు పరుశరాములు, కత్తుల సందీప్ తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆహ్వానించారు. పార్టీలో వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటు పడాలని సూచించారు. కాగా తాము రాష్ట్రంలో సిఎం కెసిఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయానికి పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు బస్వ మల్లేశం, సుందర్ రాం రెడ్డి, వైస్ ఎంపిపి కత్తుల విజయ్, మేకపోతుల నర్సింహులు, కత్తుల సోమిరెడ్డి, రచ్చ ఎల్లప్ప, కర్రె శ్రీకాంత్, మేకపోతుల సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అరూరి



**కాజీపేట, ఆగస్టు 27, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 46 వ డివిజన్ రాంపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల సారయ్య (ఇల్లంద గ్రామ ఎంపిటిసి పిట్టల రమేష్ – జ్యోతి తండ్రి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

# పాలకుర్తి మండలం మల్లంపల్లిలో భారీగా చేరికలు





### -గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, ఆగస్టు 27, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్, బిజెపిలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ లో చేరుతున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో వారంతా వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేస్తామని చెబుతున్నారు. తాజాగా, పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మెరుగు వెంకటయ్య, కండెరాజుల సోమయ్య, కండెరాజుల శ్రీను, పూజరి వెంకన్న, పూజరి సోమక్క, గర్వాంధుల వెంకన్న, కోరుకొప్పుల అయిలయ్య, రాపాక భాస్కర్, రాపాక సమ్మయ్య, తంగెళ్ళపల్లి దామోదర్, తంగెళ్ళపల్లి హరీశ్, చిక్కుడు సంతోశ్, ఈదుల కంటి విష్ణు, పూజరి పూజిత, రంగు కొమురమ్మ, కోరుకొప్పుల సంధ్య, దయ్యాల లక్ష్మి, పెండెల వెంకటమ్మ, నోండోల పెండెల అనిత, అరిగె నర్సయ్య, నారబోయిన యాకమ్మ, వంగాల కొమురయ్య, మాడిశెట్టి సతీశ్, బల్గుల వెంకటయ్య, అరిగె సోమక్క తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆహ్వానించారు. పార్టీలో వారికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటు పడాలని సూచించారు. కాగా, తాము రాష్ట్రంలో సిఎం కెసిఆర్, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయానికి పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, గ్రామ నాయకులు, ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మేధా జూనియర్ కళాశాల ప్రెషర్స్ పార్టీలో

# ఘర్షణ బౌన్సర్లతో విద్యార్థులను గెంటివేత

### -ప్రెషర్స్ పార్టీ పేరుతో విద్యార్థుల వద్ద వెయ్యి రూపాయలు వసూలు



**హసన్‌పర్తి, ఆగస్టు 27, మనం న్యూస్ :** శ్రీ మేధా జూనియర్ కళాశాల విద్యార్థులతో యాజమాన్యం ఏర్పాటుచేసిన ప్రెషర్స్ పార్టీలో ఘర్షణ చోటు చేసుకుంది. ఆదివారం శ్రీ మేధా కళాశాల యజమాన్యం రామారాంలోని తులసి గార్డెన్ లో ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల విద్యార్థులచే ప్రెసర్ పార్టీ నిర్వహించింది ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కళాశాల యజమాన్యం ఒక్కో విద్యార్థి వద్ద వెయ్యి రూపాయలు అక్రమంగా వసూలు చేసినట్లు విద్యార్థులు తెలిపారు. కార్యక్రమం నిర్వహిస్తుండగానే విద్యార్థులు బయటికి వచ్చి మద్యం సేవించి కార్యక్రమంలో కి వెళ్లి ఘర్షణకు దిగారు. దీంతో కళాశాల యజమాన్యం విద్యార్థులను తమ భద్రతకు ఏర్పాటు చేసుకున్న బౌన్సర్లతో బయటకి గెంటి వేయించారు. కళాశాల యజమాన్యం అక్రమంగా విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేసి పార్టీలు నిర్వహించడం సూచనియమని విద్యార్థి సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. యజమాన్యం విద్యార్థుల వద్ద లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ పార్టీల పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్న. కళాశాల యజమాన్యం ఈ సంఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.

## ప్రొసీడింగ్స్ కాపీలను

# అందజేసిన ఎమ్మెల్యే అరూరి



**వర్ధన్నపేట, ఆగస్టు 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలలోని ఇల్లంద గ్రామ ములో ఎస్సీ, వైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను స్థానిక ప్రజాప్రతినిధులకు, కులస్తులకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధిలు, కమ్యూనిటీ హాల్లకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, తూల్ల కుమారస్వామి, సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ గొడిషల శ్రీనివాస్, వార్డ్ సభ్యులు జోగుల రాధ కుమారస్వామి, తాండ్ర ప్రభాకర్, మల్లేపాక శాంతమ్మ, కుల పెద్ద మనుష్యులు మాల్లేపక ఎల్లయ్య, దుప్పెల్లి సారయ్య, దుప్పెళ్ళి బాబు, తాండ్ర రాజేందర్, జోగుల కుమార్, జిగుల సంపత్, తుల్ల సంపత్, మైదం బుచిమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్స్ కాపీలను

# అందజేసిన ఎమ్మెల్యే అరూరి



**వర్ధన్నపేట, ఆగస్టు 27, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలలోని ఇల్లంద గ్రామములో ఎస్సీ, వైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను స్థానిక ప్రజాప్రతినిధులకు, కులస్తులకు బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధిలు, కమ్యూనిటీ హాల్లకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఎంపిపి అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, తూల్ల కుమారస్వామి, సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ గొడిషల శ్రీనివాస్, వార్డ్ సభ్యులు జోగుల రాధ కుమారస్వామి, తాండ్ర ప్రభాకర్, మల్లేపాక శాంతమ్మ, కుల పెద్ద మనుష్యులు మాల్లేపక ఎల్లయ్య, దుప్పెల్లి సారయ్య, దుప్పెళ్ళి బాబు, తాండ్ర రాజేందర్, జోగుల కుమార్, జిగుల సంపత్, తుల్ల సంపత్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ కరీమాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్ :** వరంగల్ కరీమాబాద్ కు చెందిన జయ మహేష్ కరీమాబాద్ సుభాష్ రోడ్ రాంలక్ష్మణ్ గార్డెన్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసుకున్న సలాసర్ బాలాజీ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ షాపును ప్రారంభించి మహేష్ కు శుభాకాంక్షలు తెలిపి వ్యాపారంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, గుండేటి నరేందర్, దిడ్డి కుమారస్వామి, మరుపల్ల, గందే కల్పన నవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ సురేష్, పోశాల పద్మ స్వామిగౌడ్, మాజీ కార్పొరేటర్ నాగపూరి కల్పన సంజయ్ బాబు, స్థానిక బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్ తోపాటు వివిధ డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ హెల్మెట్లను అందజేసిన ఏసిపి



**వరంగల్ మట్టెవాడ, ఆగస్టు 27 :** ట్రాఫిక్ నియంత్రణకై నిరంతరం విధులు ట్రాఫిక్ పోలీసులకు తమ వంతు సహకారాన్ని అందించేందుకుగాను యాక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఇందుకుగాను ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన ట్రాఫిక్ హెల్మెట్లను ట్రాఫిక్ అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగా హనుమకొండ ట్రాఫిక్ ఏసిపి కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఏసిపి భోజరాజు సిబ్బంది ట్రాఫిక్ హెల్మెట్లను అందజేసారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, యాక్ట్ ఫైబర్ నెట్ స్థానిక ప్రతినిధులు ఎస్ సందీప్, టి రాజు, ఎండి జాకీర్ తోపాటు ట్రాఫిక్ ఎస్ఐ లు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన తిమ్మాపూర్ గ్రామ యువత

**వరంగల్ టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 44 వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 20 మందికి పైగా యువకులు బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరీ రమేష్ అధ్వర్యంలో హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు నవీన్, అభి, సుమన్, సాయి నాథ్, సురేష్, హైమద్, శ్యామ్, రాహుల్, మహేష్, విజయ్, రవి రాజు, విక్రమ్, నాగరాజు, నజీర్ పాషా, శేషు, శ్రావణ్, శశి తదితరులు చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,రైతు బంధు మండల అద్యక్షులు సంపత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ బుక్‌లతో....

**మొదటి పేజీ తరువాయి.....** ముందుగానే తయారు చేసి తన వద్ద ఉంచుకున్న నకిలీ స్టాంపు ముద్రలను వేసి తానే స్వయంగా సంతకాలు చేసి కార్యాలయం ముద్ర వేసి ఎటువంటి భయం, బెరుకు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను యథేచ్ఛగా అమ్మకానికి పెట్టాడనే ఆరోపణలు ఉన్నాయి. నిత్యం తహసీల్దార్ కార్యాలయంలోనే అధికారితో టచ్ లో ఉంటూ సెటిల్మెంట్ పట్టాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పిస్తానంటూ రైతుల నుండి, అమాయక ప్రజల నుండి లక్షలాది రూపాయలు డబ్బులు వసూలు చేయడం సదరు వ్యక్తికి పరిపాటిగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి.

ఖాళీ పట్టాదార్ పాస్ పుస్తకాల మాయంపై విచారణ ఏది ?

తహసిల్దార్ కార్యాలయం నుండి ఖాళీ పట్టాదార్ పాస్ పుస్తకాల మాయం వ్యవహారంపై కనీస విచారణ జరుపకపోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా డిజిటల్ పాస్ పుస్తకాలు ఇచ్చినప్పటికీ గతంలో ఉన్న ఖాళీ పాస్ పుస్తకాల వ్యవహారంపై ఎందుకు అధికారులు స్పందించడం లేదనేది అనుమానాస్పదంగా మారింది. మాయమైన ఖాళీ పుస్తకాలను కొందరు ప్రైవేటు వ్యక్తులు ప్రజలను మోసం చేసి లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదించుకునేందుకు వినియోగిస్తున్నా, అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన పలు సంఘటనలు పరిశీలిస్తే ఆశ్చర్యం కలగక మానదు. కేటుగాళ్ల మాటలు నమ్మి లక్షల రూపాయలు చెల్లించి వారి వద్ద నుండి తీసుకున్న పట్టాదార్ పాస్ పుస్తకాలను తీసుకొని కొందరు వ్యక్తులు మీసేవ కేంద్రాలను సంప్రదించి తమ భూముల వివరాలు తనిఖీ చేయమని కోరగా, వాటిని ధరణి పోర్టల్ లో పరిశీలిస్తే ఆ భూముల వివరాలు, యజమాని పేర్లు అందులో చూపించకపోవడంతో కొందరు ఖంగు తిన్నట్లు సమాచారం. తమ వద్ద పట్టాదార్ పాస్ బుక్ లు ఉన్నా, భూమి తమ ఆధీనంలో లేదు. ఆన్లైన్లో వారి పేరుతో చూపించడం లేదు. చేసేదేమీ లేక కొందరు తేలు కుట్టిన దొంగల్లా మిన్న కుండిపోయారు. విషయం బయటకు పొక్కితే తమ పరువు పోతుందని కొందరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. వీరికి దొంగ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చిన కేటుగాళ్లు మాత్రం దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారు.

బోడి చెరువు పైన పాసుబుక్ లు ఇచ్చారు...

మండల కేంద్రంలోని వెంకటాపురం (జి) లోని కొన్ని సర్వే నెంబర్ల పేరుతో మండల కేంద్రంలోని బోడి చెరువు పేరుతోను, అక్కడి స్థలం పేరుతో దొంగ పట్టాదార్ పాస్ పుస్తకాలు కేటుగాళ్లు ఇచ్చారు. కొందరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఇటువంటి ఆర్థిక నేరగాళ్లు తర, తమ బేధం లేకుండా అందిన కాడికి డబ్బులు దోచుకోవడమే లక్ష్యంగా ప్రజలను మోసం చేస్తూ వారు మాత్రం లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. మార్కెట్లో కూరగాయలు అమ్మిన మాదిరిగా రెవెన్యూ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను వంతుల వారీగా ఒక్కో పనికి ఒక్కో రేటు కట్టి విచ్చలవిడిగా ఎటువంటి భయం లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. నకిలీ పాసు పుస్తకాలతో మోసం చేసేవారు ఒకరైతే, మీకెవరికైనా భూములు కావాలా, పట్టాతో సహా ఇప్పిస్తామంటూ మరికొందరు మార్కెట్లో తిరుగుతున్నారు. ఇటీవల కాలం వరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఇక్కడ విధుల్లో ఉన్న సమయంలో ఆ అధికారి మనవాడే ఏ పనైనా చేసి పెడతాం, ఎకరం భూమికి ఎంత రేటు అంటూ కొందరు వ్యక్తులు బాహాటంగానే చెప్పుకుంటూ కొంతమంది వద్ద డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. ఈ వ్యక్తుల సైతం సెటిల్మెంట్ పట్టాలు ఇప్పిస్తామంటూ అమాయక ప్రజలను మోసం చేశారని ఆరోపణలు ఉన్నాయి. కానీ ఈ వ్యవహారంపై బాధితులు బయటకు రావడానికి భయపడుతున్నారు. డబ్బులు పోతే పోయాయి, తమ పరువు పోతుందంటూ వెనుకంజ వేస్తున్నారు.

రూ. కోట్ల కుంభకోణం ?

వెంకటాపురం మండలంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింద నే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాత పట్టాదార్ పాస్ పుస్తకాలు వందలాది సంఖ్యలో కార్యాలయం నుండి మాయమయ్యా అంటే వాటిని కేటుగాళ్లు ఏ స్థాయిలో విక్రయాలు జరిపి ఉంటారనే దానిపైనే వ్యవహారాలు ఆధారపడి ఉన్నాయి. ఎకరానికి రూ. 50,000 నుండి లక్ష రూపాయలు వసూలు చేసిన కేటుగాళ్లు కొందరు అధికారులకు లక్షలాది రూపాయలు చెల్లించి, మిగతా మొత్తాన్ని రూ. కోట్లలో కాజేశారని పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వెంకటాపురం మండలంలో జరుగుతున్న భూ అక్రమాలపై ఆ శాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపితే అసలు విషయాలు బయటకు వస్తాయి. అక్రమార్కులు, గ్రేట్ గాళ్లను విచారణ జరిపి రైతులు, ప్రజలు భవిష్యత్తులో మోసపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గన్‌పూర్‌లో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య పోటీ

**-బిజెపికి మూడవ స్థానం తప్పదు**
**-రాజకీయ పరిశీలకుల వాదనలు**

**స్టేషన్గన్పూర్, ఆగస్టు 27, మనం న్యూస్ :** స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ ఉంటుందని బిజెపికి అంత అనుకూల పవనాలు లేవని స్టేషన్గన్పూర్ రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా స్టేషన్గన్పూర్ నియోజక వర్గంలోని కొంతమంది రాజకీయ పరిశీలకులతో మనం రిపోర్టర్ పలు అంశాలపై చర్చించగా ఇటీవల కాలంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గము నుండి కడియం శ్రీహరికి టిఆర్ఎస్ టికెట్ రావడంతో గ్రామాలలో పార్టీ కార్యకర్తలలో నాయకులలో కొంత ఉత్సాహ వాతావరణం నెలకొంది ఎందుకంటే టికెటు తీసుకుని వస్తున్న సందర్భంలో భారీ ర్యాలీ నిర్వహించడమే కాకుండా తన బలం ఏమిటో నిరూపించుకున్నాడు కడియం శ్రీహరి. ఇక ఇతర పార్టీలే కాదు సొంత పార్టీలో సైతం కడియం శ్రీహరిని ఓడించడం కష్టమే అంటూ ప్రచారం జరుగుతున్న సందర్భంలో వివిధ రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు 1994లో స్టేషన్ఘ న్పూర్ నియోజకవర్గానికి వచ్చిన కడి యం శ్రీహరి గెలుపొంది చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మంత్రులుగా పని చేశాడు. రెండుసార్లు మూడు మండలాల ప్రజలకు మాత్రమే తెలు సు.... అయితే ఇప్పుడు లింగాల ఘన్పూర్ రఘునాథపల్లి మండలాలకు కూడా ఆయన ప్రాతినిధ్యం వహించబోతున్నాడు. స్టేషన్గన్పూర్. జఫర్గడ్ చిల్పూర్ మండలాలలో కడియం శ్రీహరికి కొంత పట్టు ఉంటుంది ఎందుకంటే గతంలో మంత్రిగా పనిచేసినప్పుడు ఈ మండలాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేశాడు ఎమ్మెల్సీగా. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సమర్థవంతంగా నిర్వహించాడు. ఈ మూడు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు మమేకమై ఆయన కోసం పనిచేస్తున్నారు దీనికి తోడు ప్రజ దీవెనలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి ఎందుకంటే ఆయన ప్రతినిత్యం ఈ మండలాలకు సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో కూడా పనిచేశాడుఇక కొత్తగా లింగాల ఘనపూర్. రఘు నాథపల్లి మండలాలలో మొదటిసారిగా ప్రచారానికి వెళ్లబోతున్నాడు అయితే అక్కడ కూడా నాయకత్వం బలంగానే ఉంది కార్యకర్తలను కలుపుకొని నాయకత్వం కూడా ఉంది దీనికి తోడు కడియం శ్రీహరి తెలియని వ్యక్తి కాదు. మరో రెండు మండలాలు ధర్మసాగర్ వేలేరు గ్రామాలలో గతంలో కూడా కడియం శ్రీహరి ప్రాతినిధ్యం వహించాడు కాకపోతే కొన్ని గ్రామాలు మాత్రమే ఈ నియోజకవర్గంలో ఉన్నాయి ఆ నియోజకవర్గాలకు సంబంధించినటు వంటి అభివృద్ధి పనులు కూడా ఈయన చేశాడు. దీనికి తోడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఈసారి ఆయనకు టికెట్ కేటాయించి పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేసేందుకు సిద్ధపడుతున్నారు ఎందుకంటే మూడోసారి రాష్ట్ర ముఖ్య మంత్రి పదవి ఇచ్చే పట్టాలంటే ఇలాంటి నాయకులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ కేటీఆర్ .కెసిఆర్ కవిత. హరీష్ రావు .లాంటి వారు ప్రతి చోటా చెబుతున్నారు. కాంగ్రెస్కు ఇక్కడ ఇంకా టికెట్టు ఎవరన్నది తేల్చుకోలేక పోతున్నారు అయితే టికెట్ కోసం మాత్రం ఇందిరా .అమృతారావు డాక్టర్ కృష్ణ చేపూరి వినోద్ లాంటి వారు అధినాయకత్వానికి టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు సరే ఎవరికి ఇస్తారు అన్నది వారే తేల్చాల్సింది. గ్రామాలలో ఇప్పటికీ కాంగ్రెస్ పట్టు బాగా ఉంది స్టేషన్గన్పూర్ లో కొన్ని ఎంపీటీసీలను సర్పంచ్లను సైతం గెలుచుకున్నారు సొసైటీ చైర్మన్ సొంతం చేసుకున్నారు రఘునాథపల్లి మండలం ఎంపీపీ కైవసం చేసుకున్నారు. జఫర్గడ్ మండల కేంద్రంలో సర్పంచ్ని అప్పట్లో గెలుచుకున్నారు. లింగాల ఘన్పూర్. స్టేషన్గన్పూర్ చిల్పూరు జఫర్గడ్ రఘునాథపల్లి ధర్మసాగర్ వేలేరు మండలాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అంటే తెలియని వారు కాదు ముఖ్యంగా ఇందిరా గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి 65 వేల కోట్లు సాధించారు గతంలో ఇక్కడ నుండి డాక్టర్ తాటికొండ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందాడు. భువనగిరి ఆరోగ్యం. ఇతర నాయకులు సైతం ఇక్కడ గెలిచి మంత్రి పదవులు చేపట్టారు కాంగ్రెస్ కంచుకోట ఒకరకంగా చెప్పాలంటే స్టేషన్గన్పూర్ నియోజకవర్గం నాయకుల సమైక్యత లేకపోవడం వల్లే ఇతర పార్టీల నాయకులు గెలుస్తున్నారని విశ్లేషకులు అనేకసార్లు తేటతెల్లంగా చెప్పారు. బిజెపికి ఈ మండలాలలో పెద్ద అనుకూల పవ నాలు లేవని కార్యకర్తలు లేదని మండల కమిటీలు మాత్రం అంతంతే పనిచేస్తున్నా యని గ్రామ కమిటీ లేకపోవడంతో ప్రజల వద్దకు తీసుకెళ్లే కార్యకర్తలు లేరని నాయకులు మాత్రం వస్తూ వెళుతున్నారు

# కేసిఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష



**మొదటి పేజీ తరువాయి....** అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, జిల్లా కేంద్రం కలెక్టరేట్, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, వాడవాడనా సిసి రోడ్లు ఏర్పాటు చేసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు.సిఎంఏ నిధులు, స్మార్ట్ సిటీ నిధులు కాకుండా ఆదనపు నిధులతో ఈ డివిజన్లో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రమేష్, కలకోట రమేష్, ఈదుల బిక్షపతి, పగిడిపల్లి పద్మ, మంద సతీష్, బజ్జూరి రవి, థామస్, ఫ్రెండ్స్ యూత్ రాజు, కుమార్, సత్యనారాయణ, వడ్లకొండ జగన్నాధం, మల్లేశం, కాలనీ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## న్యూ శాయంపేట లో దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా ఆటో యూనియన్ ప్లాట్ శంఖుస్థాపన



**హనుమకొండ నక్కల గుట్ట, ఆగస్టు 27, మనం న్యూస్ :** 31 డివిజన్లోని శాయంపేట శ్రీ రాజరాజేశ్వరి సేవా సంఘం అధ్యక్షుడు వేల్పుల సాంభమూర్తి అధ్యక్షతన పశ్చిమ నియోజక వర్గం శాసనసభ్యులు, రాష్ట్ర చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ శ్రీ రాజరాజేశ్వరి సేవా సంఘం ప్లాట్ శంఖుస్థాపన వారి చేతుల మీదుగా ఆదివారం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నగరంలో ఉన్న ఆటో కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించానని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆటో కార్మికులపై అనేక రకాలైన పన్నులను విధించినప్పుడు బిజెపి ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కూడా చేసి ఆటో కార్మికులకు అండ దండగా ఉన్నానని కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భవిష్యత్తులో కార్మికుల అనేకమైన సమస్యలు పరిష్కరించడానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అందేవిధంగా రాజరాజేశ్వరి సేవా సంఘం వారు ఈ కార్యాలయ నిర్మాణం కోసం 20 లక్షల వరకు ఆర్థిక సహాయ సహకారం అందించి ఆదుకుంటానని ఆయన వాగ్దానం చేశారు. 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ రాజా రాజేశ్వరి సేవా సంఘం ఆటో యూనియన్ వారికి భూమిని అదేవిధంగా కార్యాలయాన్ని నిర్మాణం కోసం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే 20 లక్షలు వాగ్దానం సహాయ సహకారాలను అభినందించారు అదేవిధంగా భవిష్యత్తులో మరింత సాకారం ఉండాలని వారు అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందుల గురవుతున్నారని ఆ సమస్యలన్నీ పరిష్కరించుకోవాలంటే కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని కార్మికుల పక్షపాతి మన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నగరంలో కార్మికుల సమస్యలపై అనేక సందర్భాల్లో వారి పరిష్కారం కోసం పనిచేస్తున్నాడని అదేవిధంగా భవిష్యత్తులో కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా వారి సాయ సహకారాలు ఉండాలని ఆయన అన్నారు. ఈ ప్లాట్ శంకుస్థాపానికి ముఖ్యఅతిథిగా 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, జానిక రాములు, కార్మిక సంఘం నాయకులుగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, టిఎన్టియుసి, కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్, రాజరాజేశ్వరి సేవ సంఘం ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంభమూర్తి, ఉపాధ్యక్షులు బోళ్ల సునీల్, కోశాధికారి రాసముల్లా సతీష్, ప్రధాన కార్యదర్శి వేల్పుల పున్నం చందర్, గౌరవ అధ్యక్షులు గుండు సత్యం, చౌడబోయిన జనార్ధన్, ముఖ్య సలహదారులు గంధ్రతి యాదగిరి, సహయ సలహా ధారులు వసుకుల ప్రతాప్, సత్తు రాజు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.